# రేగడి మన్ను / చీకటి / ఏకాంతం

సిద్ధార్థ



**కవిత:** రేగడి మన్ను / చీకటి / ఏకాంతం

**రచన:** సిద్ధార్థ

ప్రచురణ: కినిగె పత్రిక http://patrika.kinige.com

కాలం: మార్చి 2014

శాశ్వత లింకు : http://patrika.kinige.com/?p=2079

©Author.

**What can you do with this document?**

Read it!
Store this PDF on your device.
Share the link with your friends
Share this PDF with your friends via personal communication (e.g. email)
Take printouts for personal use

**What is not allowed by Owner of this document?**
Editing the document. No page to be removed or added.
Distributing to public (instead kindly share the link to Kinige given above)

# రేగడి మన్ను / చీకటి / ఏకాంతం

నేను నడిచే రేగడి మన్నునయ్యా పంతులూ
నా జ్ఞాపక కాలం పొయ్యింది
రియల్ టైం ఆరిపోయి రీల్ టైం చేజిక్కింది
మా ఊరికి చేరుకోలేనిప్పుడు
దారి పరాయిదయ్యింది
ఎక్కడో అవుటర్ రింగ్ రోడ్ తో
అనంతాకాశంలోకి లేచిపొయ్యింది
లోపల ఏ జీవీ సందడించకున్నా
కాలం కడుపుతో ఉన్నట్టు
ఈమె దేహంలో పొలమారుతున్న ముల్లును
నేను... రేగుపండు ముల్లును
ఈమె చుట్టే పరుచుకున్న పొడిగాలిని
తనకోసమే పడిగాపులు పడుతున్న
దగ్ధ చినుకుని
నారింజ కాసారం... తన తెరపొర... అర కూడా
నేనిక్కడ ఎగిరే
అఘోరీ పిట్టను –
వొంటరి గుట్టను
ఏకాంతపు చీకటి రేగడి మన్నును
కల రవ్వను
కాంతి బొట్టును
పదం తెగిన పాదాన్ని
నిరామయ మధ్యాహ్నపు పొలిమేరను
చిత్ర ఢాకినిని

— సిద్ధార్థ

9603318460

For Latest Telugu Books - Visit now:

Kinige.com